
# పందిరి మంచం

— జీడిగుంట రామచంద్రమూర్తి




"తొందరగా భోంచెయ్యండి!" అన్న[illegible]జ్జిగ పోస్తూ హెచ్చరించింది అన్నపూర్ణ.

"హాల్లో కుర్చీ వాల్చావా?" అడిగేను.

"ఆ!....పేపరు కూడా అక్కడే పెట్టేను!" చెప్పింది అన్నపూర్ణ తాను కూడా అన్నం వడ్డించుకుంటూ.

"నువ్ కూడా తొందరగా తెముల్చుకుని రా!" చేతులు కడుక్కుని లేస్తూ అన్నాను.

మేంతొందరగా భోజనంచేసి—పోస్ట్‌మేన్‌కోసం ఎదురుచూడటంతప్ప, వేరేవెలగపెట్టవలసిన రాచకార్యాలుఏంలేవు



పోటీలో మూడవ బహుమతి రు. 750 పొందిన కథ

వరిగా వడకొండయ్యేవరికి మా వీధి లోకి వి స్ట్మాన్ వస్తాడు. అప్పటికి మేమిదరం భోజనంచేసి హాల్లోకి చేరతాం. అన్నపూర్ణ వీధి గుమ్మం గడప దగ్గరే తలుపు నానుకుని కూర్చుంటుంది. పేపర్లో తలపెడతానన్న మాటేగాని నాదృష్టి కూడా వీధివైపే వుంటుంది.

"ఇవాళ నందూ తప్పకుండా ఉత్తరం రాస్తాడు. పొద్దున్నించీ బాదం చెట్టుమీద కాకులు చేరి తెగ అరుస్తున్నాయ్" మరి కాసేపటికి వంట గదిలో పని పూర్తిచేసుకుని వచ్చిన అన్నపూర్ణ గడప దగ్గర కూర్చుంటూ అన్నది.

బొంబాయినుంచి నందూగాని, హైదరాబాద్ నుంచి శంకరంగానీ, బెంగుళూరునుంచి రాజాగానీ ఉత్తరం రాస్తారని ప్రతిరోజూ మేం అలా పోస్టుమాన్ కోసం ఎదురుచూస్తూనే వుంటాం. కాని...మా పిచ్చి కాకపోతే రోజూ ఎందుకు వస్తాయ్ ఉత్తరాలు?

నందూకి ఉత్తరాలు రాసే అలవాటు తక్కువ. నేను నాలుగు త్తరాలు రాస్తే నాలుగో దానికి జవాబిస్తాడు. శంకరం-ప్రతి నెలా జీతం రాగానే నాకో యాభై రూపాయలు మనియార్డరు చేస్తూ, ఆ మనియార్డరు కూపన్‌లోనే 'అంతా క్షేమం' అని ఓ ముక్క రాసి వూరుకుంటాడు... ఇక మూడోవాడు రాజా మాత్రం వారానికో ఉత్తరం మర్చిపోకుండా రాస్తాడు. వాడికూడా పెళ్ళయి, సంసార బాధ్యతలు పెరిగితే ఆ మాత్రంకూడా రాయడేమో?

ఎప్పుడైనా పిల్లలెవరైనా శలవుమీద ఇంటికొచ్చి నాలుగురోజులుంటే అరవైయేళ్ళ అన్నపూర్ణకి యిరవైయేళ్ళ చురుకుదనం వచ్చేస్తుంది. వాళ్ళకు ఇష్టమైన పిండి వంటలు చేసి- బలవంతంగా వాళ్ళచేత కొసరికొసరి తినిపిస్తుంది.

వాళ్ళు మళ్ళీ తిరిగి వెళ్ళిపోతూంటే-వీధి గుమ్మందగ్గర నిలబడి సాగనంపుతూ-

"ముసలాళ్ళం మేమిద్దరం దిక్కూదిక్కూ మంటూ ఇక్కడున్నామని మర్చిపోకండి రా నాలుగు రోజులకొకసారైనా ఉత్తరం ముక్క రాస్తూండండి. ఆ వుత్తరం చూస్తే మాకు మిమ్మల్ని చూసినట్టే వుంటుంది. పైగా మీరు ఉత్తరాలు రాయటంలేదని నాన్నగారు ఎంత బాధపడుతుంటారో తెలుసా?"-నా మనసులో బాధను కూడా గ్రహించి వాళ్ళకు చెబుతుంది.

అప్పుడు—

అన్నపూర్ణ అలాఅంటున్నపుడు నాకెందుకో చటుక్కున కళ్ళల్లో నీళ్ళు తిరుగుతాయి. వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత అన్నపూర్ణ కూడా పైట చెంగుతో కళ్ళొత్తుకుంటూ లోపలకు వస్తుంది.

ఆ క్షణంనించీ మళ్ళీ కొన్నాళ్ళు ఇల్లంతా నిశ్శబ్దం....మనసంతా స్తబ్దత....మళ్ళీ ప్రతి రోజూ ఉత్తరాల కోసం ఎదురుచూడటం....

రాదు

-రామకృష్ణ






### భీమా

"మొన్న ఎంత బ్రతిమాలినా పది వేలకి కూడా ఇన్‌ష్యూర్ చెయ్యనన్నావు. ఇప్పుడు లక్షకు చేస్తానంటున్నావేం?" ఆశ్చర్యంగా అడిగాడు భీమా ఏజెంటు, సుందర్రావుని.

"ఏంలేదు బెజవాడనుంచి గుంటూరు ట్రాన్స్‌ఫరయింది. రైల్వే సీజన్‌టిక్కెట్ తీసుకున్నాను...." చెప్పాడు సుందర్రావు.

—సి. రామచంద్రరావు (రాజమండ్రి)

"మీకేమండీ-రత్నాల్లాంటి ముగ్గురు మగ పిల్లలు" అంటూండేవారు ఆంజనేలుగారు అప్పుడప్పుడు.

నిజమే! ముగ్గురూ బాగా చదువుకున్నారు. ముగ్గురూ మూడు మహానగరాల్లో మంచి ఉద్యోగాలు చేసుకుంటున్నారు. కానీ, ఎవరికి వారే-యమునాతీరే! పోనీ మేంకూడా వాళ్ళ దగ్గరకే వెళ్ళి వుందామంటే ఆ మహానగరాల్లో, అక్కడి అద్దె కొంపల్లో....వాళ్ళకు ఇబ్బందిగా ఎన్నిరోజులుండగలం? అసలు ఎంతకాలం వుంటే మాత్రం కరువు తీరుతుంది?

పైగా పాతికేళ్ళనించీ వుంటున్న ఊరూ, సొంతఇల్లూ...వదిలిపెట్టి వెళ్ళాలన్నా బాధగానే వుంటుంది.

ఇన్నాళ్ళూ పక్కవాటాలోవుండే ఆంజనేలు గారితో అంతోఇంతో కాలక్షేపంఅయిపోయేది. ఆయన పోయింతర్వాత క్షణం నిశ్శబ్దం కూడా యుగాల మౌనంలా అనిపిస్తోంది.

ఆంజనేలుగారు పదేళ్ళక్రితం- మా స్కూలుకి ట్రాన్స్‌ఫరై వచ్చేరు. ఆ స్కూల్లో మేమిదరం సైన్సు మాస్టర్లమే కావడంవల్ల స్నేహితులం అయ్యాం. అప్పటో మా యింట్లో ఓ వాటా ఖాళీగా వుండటంవల్ల దాన్ని ఆయనకు అద్దెకు ఇవ్వటంతో-మేమిద్దరం మరింత సన్నిహితుల మైపోయాం. స్కూలుకి కలిసి వెళ్ళేవాళ్ళం. కలిసే వచ్చేవాళ్ళం. రెండు నెలల తేడాతో ఇద్దరం ఒకేసారి రిటైరయ్యాం. అప్పుడు కూడా ఆంజనేలుగారు ఇల్లు ఖాళీచేయకుండా మా ఇంట్లోనే వుండిపోయారు. పిల్లలు కొంత



## ప్రమాదం

"హలో! ఇక్కడ అగ్నిప్రమాదం జరిగింది. మీరు త్వరగా రావాలి" పోలీస్ స్టేషన్‌కు ఫోనొచ్చింది.

"ఎవరవయ్యా నువ్వు? అగ్నిప్రమాదం జరిగితే ఫైర్ ఆఫీసుకు ఫోన్ చెయ్యాలి గాని పోలీస్ స్టేషన్‌కు చేస్తావేమిటి?" విసుగ్గా అన్నాడు కానిస్టేబుల్ వెంకటప్పయ్య.

"అగ్నిప్రమాదం జరిగింది ఫైర్ ఆఫీస్‌కే నయ్యా బాబూ" కోపంగా అన్నాడవతలి వ్యక్తి.

—సి. వరళ (చిత్తూరు)

డబ్బు పంపేవారు. దానికితోడు ఆయనకొచ్చే పెన్షన్‌తో హాయిగానే కాలక్షేపం చేసేవారు.

ప్రతిరోజూ సాయంత్రం మేమిద్దరం ఊరి చివర మామిడితోటకు వెళ్ళి కూర్చునేవాళ్ళం. ఆయన తన పిల్లల గురించీ, నేను నా పిల్లల గురించీ చెప్పుకునేవాళ్ళం.

ఓరోజు రాత్రి ఆయనకు హఠాత్తుగా గుండె పోటు వచ్చింది. అప్పటికప్పుడు నేనే పక్కనున్న టౌనుకు తీసుకెళ్ళి- ఆస్పత్రిలో చేర్పించాను. ఎక్కడెక్కడో వుంటున్న ఆయనగారి పిల్లలకు టెలిగ్రాంలు ఇచ్చాను. కానీ వాళ్ళు వచ్చేవరికే అంతా అయిపోయింది. కర్మ చెయ్యటం తప్ప కంటిచూపు వాళ్ళకు దక్కనేలేదు పాపం!

ఆ సంఘటన- నాలో ఓరకమైన విర్లిప్తతనో వైరాగ్యాన్నో కలిగించిందని చెప్పకతప్పదు. ఆదమరచి నిద్రపోయే కళ్ళల్లోకి పీడకల ఏదో వచ్చినట్టనిపించింది.

'అసలేమిటి ఈ జీవితం? ప్రతి మనిషి చావటానికే పుట్టినప్పుడూ చావు తప్పనప్పుడూ- ఇతంకాలం ఈ బ్రతుకులో మకారాల్నీ ప్రేమల్నీ ఆప్యాయతల్నీ పెంచుకోవటం వృధాయేనా? మరణమే యదార్థమైనప్పుడు బ్రతుకంతా ఓ కలేనా?'

ఆంజనేయులుగారి మరణం నాలో అలాంటి ఆలోచనల్ని రేకెత్తిస్తే అన్నపూర్ణలో మరో రకమైన వైరాగ్యాన్ని కలిగిం——

ఆయన పోయిన పదో రోజున కాబోలు- రాత్రి పడుకోబోయే ముందు——

"ఏమండీ... ఈసారి సంక్రాంతి పండక్కి పిల్లలు ముగ్గుర్నీ రమ్మని ఉత్తరాలు రాయండి" అంది అన్నపూర్ణ పందిరి మంచం క్రింద మంచి నీళ్ళచెంబు పెడుతూ.

"మనం రాయటమేకానీ వాళ్ళు రావద్దూ?" అన్నాను.

"తప్పనిసరిగా రమ్మని రాయండి. నేను మరీమరీ రాయమన్నానని చెప్పి రమ్మనండి" అలా అంటూంటే అన్నపూర్ణ కంఠం వణకటం నేను గ్రహించాను. ఆమె కళ్ళలో తడి కదలటం కూడా కనిపించింది.

"అలాగే రాస్తాన్లే"

"ఈ గొలుసూ, నాంతాడూ, గాజులూ ఇవన్నీ కోడళ్ళకు ఇచ్చేస్తానండీ. వాళ్ళకు కావలసినవన్నీ వాళ్ళను పట్టుకుపొమ్మనండి. ఈ పందిరి మంచం కూడా." ఇక అన్నపూర్ణ కళ్ళల్లో కన్నీరు ఆగలేకపోయింది.

"ఏమిటోయ్ ఇది? ఎందుకలా కన్నీరు పెట్టుకుంటావ్?" దగ్గరకు తీసుకుంటూ అడిగాను.

నా భుజాలు ఆమె కన్నీటితో తడిసిపోయాయేతప్ప- వెంటనే మాట్లాడలేకపోయింది.

"ఏమయిందోయ్ ఇప్పుడు?" మళ్ళీ అడిగాను.

"ఏంకాలేదండీ బతికినంతకాలం మనం ఎలాగా బతకం పోయేటప్పుడు ఈ నగలూ, ఈ పందిరి మంచం వీటన్నింటినీ కూడా తీసుకెడతామా చెప్పండి? మనం పోయిన తర్వాతైనా వీటిని పిల్లలు తీసుకోవల్సిందేగా? ముందే మనం ఇచ్చేస్తే మనం బతికున్న నాలుగురోజులూ వాళ్ళ ఆనందాన్ని మనం కళ్ళారా చూడచ్చు"- పైటచెంగుతో కళ్ళొత్తుకుంటూ చెప్పింది అన్నపూర్ణ.

అన్నపూర్ణ చెప్పిందాంట్లో నాకూ యదార్థం కనిపించింది.

నిజమే మరి!

ఏక్షణంలో ఏం జరుగుతుందో ఎవరూహించగలరు కనుక? సృష్టిస్థితి లయాలను తన గుప్పెట్లో పెట్టుకుని కీలు బొమ్మల్లాంటి మనుషుల జీవితాల్లోని ఘటనా సంఘటనల్ని తానే నిర్దేశిస్తాడు ఆ భగవంతుడు. మనుషుల మధ్య బంధాల్ని ఏర్పరుస్తాడు. ఆ బంధాల వుచ్చులో మనిషి పూర్తిగా బిగిసిపోయి- వాటిపై మమతలను పెంచుకునే లోగా వాటిని పుటుక్కున త్రెంచేస్తాడు.

ఓ సారెప్పుడో ఓ కథలో చదివాను.

'ఎక్కడో పుడతాం.... మరెక్కడో పెరుగుతాం... చివరికెక్కడో రాలిపోతాం.... అనంత కోటి విశ్వంలో ఎన్నో జన్మల పరిణామంలో ఈ మానవజన్మ ఎన్ని క్షణాలు? ఈ ఒకటి రెండు క్షణాల్లోనే ఎంతటి ఆత్మీయతలూ? ఎన్ని వేల అనుబంధాలు?'

నిజం. జీవితమంటే రంగురంగుల గాలి

అమ్మా....!

—మల్లిక్



పటం. కానీ ఎప్పుడో ఒకప్పుడు దాని దాగం తీరిపోతుంది.

అందుకే పెద్దామనుకున్న మంచిపనిఏదైనా వుంటే వెంటనే చేసెయ్యటం మంచిది. ఆ మంచే, మనిషి మరణించినా వెంటవస్తుంది.

"ఏమండీ! అడుగోనండీ మనింటికే వస్తున్నారు." అన్నపూర్ణ ఉత్సాహంగా అనటంతో నా ఆలోచనలు ఆగిపోయాయి.

పరధ్యానాన్ని పక్కనపెట్టి- ఎదురుగా చూసే సరికి గుమ్మంలో దేవుడు ప్రత్యక్షమయ్యాడు

దేవుడంటే ఎవరో కాదు- పోస్టమేన్.

మా పిల్లలు రాసిన ఉత్తరాలను భద్రంగా తీసుకొచ్చి మాకు సంతోషాన్ని కలిగిస్తాడు కనుక- అతగాణ్ణి దేవుడితో సమానంగా చూసుకుంటాం.

"మీకు లెటరుంది సార్!" అంటూ ఓకవరు నావైపు పడేసి వెళ్ళిపోయాడు దేవుడు

ఆత్రంగా దాన్ని తీసుకున్నాను.

"చూశారా! నేచెప్పలే? ఇవాళ నందూ నుంచి ఉత్తరం వస్తుందని?" ఉత్సాహంగా నావైపుచూసింది అన్నపూర్ణ.

"నందూ కాదు .... హైదరాబాద్ నించి శంకరం రాశాడు"—ఒక్క నిమిషంలో ఉత్తరం చదవటం పూర్తిచేసి చెప్పేను.

"ఏంరాశాడు పైకిచదవండి ..వింటాను" ఆత్రంగా అడిగింది.

"....నాన్నగారికి నమస్కారాలు. మీరూ అమ్మా కులాసా అని తలుస్తాను మొన్నమధ్య సనత్‌నగర్‌లో ఓ ఇల్లు అమ్మకానికొస్తే అనుకోకుండా కొనేశాను డెబ్భైవేలు!.... నాదగ్గ[illegible] వుంటే మరోనలభై మా కంపెనీవాళ్ళు అప్పు ఇచ్చారు. ఇల్లు చాలా విశాలంగా వుంది. మొత్తం ఆరు గదులున్నాయి ... ఇంకో అయిదారువేలు ఖర్చుపెడితే కొత్త బిల్డింగులా తయారవుతుంది... ఆ పనులుకూడా ప్రారంభిస్తున్నాను ...మీరూ అమ్మా వీలుచూసుకుని తప్పక రావలెను. మీ కోడలు కులాసా..." చదివి వినిపించేను

"ఎలాగైనా శంకరం అదృష్టవంతుడండీ" అంది అన్నపూర్ణ తృప్తిగా చూస్తూ.

కాను!

నేను చేయలేనిపని వాడు చేయగలిగాడంటే అదృష్టం కాదూ?...

మా తాత కట్టించిన ఇల్లు మా నాన్నగారి కాపే-అందులో నాలుగో భాగం నాకోవాటా వచ్చింది..బడిపంతులుగా నాకొచ్చిన జీతంతో రెండేళ్ళకొకసారి ఈ వాటాకి సున్నం వేయించటమే గగనమయిపోయింది....

అప్పో సొప్పో చేసి ముగ్గురు పిల్లలకూ చదువు చెప్పించగలగటమే ఓ ఘనకార్యమని నేను అప్పుడప్పుడు అనుకుంటూంటాను....

అలాంటిది ఇంతచిన్న వయసులో శంకరం ఇల్లు కొన్నాడంటే—అదృష్టవంతుడు కాక మరేమిటి?...

కానీ...భగవంతుడు వాడికింకా పిల్లల్ని ప్రసాదించకపోవటం—ఏదో లోటుగానే నాకు అనిపిస్తూంటుంది ... పెళ్ళయి పదేళ్ళయినా వాడికా అదృష్టం కలగలేదనే—నా పందిరి మంచాన్ని వాడికి పంపించాను....

"మరి మనం ఎప్పుడు బయల్దేరదాం?"—



అబద్ధాలు

అబద్ధం ఆడకూడదన్న విషయ కొడుక్కు బాగా నాటేలా చెప్పాలనుకున్నాడు పరమహంస.

"నువ్వు అబద్ధమాడిన ప్రతిసారీ నా తల వెంట్రుకలు తెల్లబడిపోతాయి" అన్నాడు

"నిజంగా...కొడుకు అబద్ధమాడితే తండ్రితలవెంట్రుకలు తెల్లబడిపోతాయా" ఆశ్చర్యంగా అడిగాడు బాబు.

"అవును" అన్నాడు పరమహంస.

"ఇప్పుడర్థమైంది తాతయ్య తల ముగ్గుబుట్టలా ఎందుకు తయారయిందో!" అన్నాడు బాబు.

—సిరిసిల్లా రశీద్ శశక్ (బోడకొండ

అడిగింది అన్నపూర్ణ.

"కొందర్లోనే వెడదాంలే!"—సంతృప్తిగా నిట్టూర్చేను.

పిల్లలు వృద్ధిలోకొచ్చి ప్రయోజకులైతే తల్లిదండ్రులకు ఆనందం కలుగుతుంది... ఆ ఆనందంలో ఆకలీ నిద్రాకూడా దూరమవుతాయి.

అందుకే కాబోలు ఆరాత్రి ఎంత పొద్దు పోయినా నిద్రపట్టలేదు...గతంలోని జ్ఞాపకాలు వర్తమానపు ఆలోచనలతో పోటీపడటం ప్రారంభించేయి....

శంకరం ఇల్లు కొన్నాడు...

అంటే అది నా ఇల్లే! ... నా ఇంట్లో నా కొడుకు ఆదరణలో హాయిగా సేదతీర్చుకోవచ్చు .... మళ్ళీ మరోసారి నా పందిరి మంచంమీద నేను పడుకోవచ్చు....


"అన్నపూర్ణనికూడా నావక్కనే—ఆ పందిరి మంచంమీద పడుకోమంటే?"—

ఛ!....ఈ వయసులో ఇదేం ఆలోచన! అయినా నేనూ అన్నపూర్ణా ఎన్నిరాత్రులు ఆ మంచంమీద 'కలిసి' పడుకోలేదూ?

ఆ పందిరి మంచంమీద పడుకుంటే ఎంత హాయిగా ఉండేదనీ?...

నాకు ఎనిమిదేళ్ళ వయసప్పుడనుకుంటాను_

అద్దం —రామకృష్ణ





**హారన్**

"నీ కారు ఎలా నడుస్తోంది?" అడిగాడు రామారావు, రంగారావుని.

"బానే నడుస్తోందిగాని, ఒకటే ఫాల్ట్. హారన్ పనిచేయటంలేదు" అన్నాడు రంగారావు.

"హారన్ లేండే పెద్ద ట్రాఫిక్‌గల రోడ్లలో చాలా ఇబ్బంది పడాలికదా." అన్నాడు రామారావు.

"అలాంటి ఇబ్బందేమీ లేదు. నడుస్తున్నప్పుడు నా కారు ప్రతిపార్టూ చప్పుడు చేస్తూనేవుంటుంది" చెప్పాడు రంగారావు.

—సిరిసిల్లా రశీద్ శిశక్ (దోమకొండ)

ఆ పందిరి మంచాన్ని మా నాన్నగారికి ఓ పేషెంటెవరో స్వయంగా తయారుచేసి బహూకరించేడు.

ఎత్తుగా ఎంతో విశాలంగా వుండేది. నల్ల చిరుగుడు చేవతో చేసిన మంచం కావటంవల్ల ఎప్పుడూ నిగనిగలాడుతూండేది.... అప్పట్లో— అంటే సుమారు ఏభై ఏళ్ళ క్రితం—వంద రూపాయలు పెట్టి ఆ మంచంమీదకు పరుపూ రెండు తలగడాలూ కుట్టించారు నాన్నగారు....

నాకు ఇప్పటికీ బాగా జ్ఞాపకం—

పరుపుమీద ఎప్పుడూ తెల్లటి దుప్పటి వుండవలసిందే.... నాన్నగారు డాక్టరు కావటంవల్ల కాబోలు తెల్లవంటే ఆయనకు ప్రాణం..! తలగడలకు కూడా తెల్లటి గలేబులుండేవి... ఆ గలేబులమీద రంగురంగుల దారాలతో అమ్మ కుట్టిన రామచిలుకలు!...మంచానికి నలుదిక్కుల అద్దంకూడా బిగించి వుండేది... అంత పెద్ద మంచానికి సరిపడే దోమతెర ఎక్కడా దొరక్కపోతే-చేనేత వస్త్రాలయంలో పల్చగావుండే తెల్లటి గుడ్డ కొని దోమతెర ప్రత్యేకంగా కుట్టించారు నాన్న...

ఆ మంచం వచ్చిన కొత్తలో—దానిమీద పడుకోవాలని నాకు చాలాసార్లు అనిపించేది. కానీ నాన్నగారంటే భయంవల్ల అలాంటి ప్రయత్నం చేసేవాణ్ణికాదు. పైగా దానిపైకి ఎక్కాలంటే నేను ఏ స్టూలో వేసుకుని ఎక్కవలసిందే!

ఓరోజు సాయంత్రం—

నన్ను ఇంట్లో పెట్టి అమ్మ పేరంటానికి వెళ్ళింది.... నాన్నగారు పేషెంటుని చూడటానికి—ఊళ్ళో వెళ్ళేరు.

అదే సమయమనుకుని—పెరట్లోంచి స్టూలు తెచ్చుకుని-నెమ్మదిగా పందిరిమంచం ఎక్కేను హాయిగా కాలుమీదకాలు వేసుకుని పడుకున్నాను కళ్ళు మూసుకోగానే — అనుకోకుండా నిద్ర పట్టేసింది.

కానీ ఆ హాయీ, ఆ నిద్రా ఎంతోసేపు నిలవలేదు...కొన్ని నిమిషాలకి ఇంటికి తిరిగి వచ్చిన నాన్నగారు నా వీపు విమానంమోత ఎక్కించారు.

"మరోసారి ఎప్పుడైనా మంచం ఎక్కావంటే—కాళ్ళు విరగ్గొడతాను జాగ్రత్త!"— అని హెచ్చరించారు.

ఆయన కొట్టినందుకు కాదుగానీ పరుపు మీద వున్న తెల్లదుప్పటి నా మూలంగా మాసిపోయినందుకు నాకెంతో బాధ కలిగింది.

మళ్ళీ ఎప్పుడూ నేను ఆ పందిరి మంచం ఎక్కిన జ్ఞాపకం లేదు. హైస్కూల్లో చదువు పూర్తవగానే ఏలూరు కాలేజీలో చేరాను. అక్కడ డిగ్రీ తీసుకున్నాక రాజమండ్రిలో 'బి.ఇడి' చదివేను. అది పూర్తయిన వెంటనే 'మేష్టరు' ఉద్యోగం వచ్చేసింది.

ఉద్యోగంలో చేరిన నాలుగేళ్ళకు నాకు అన్నపూర్ణతో పెళ్ళయింది. పెళ్ళయిన మర్నాడు

"ఆ ముచ్చట కూడా జరిపించేస్తాం" అన్నారు మామగారు.

"ఆ ముచ్చట మా ఇంట్లోనే జరగాలి" చెప్పారు నాన్నగారు.

"కానీ సాంప్రదాయం ప్రకారం ముందుగా" అని ఏదో చెప్పబోతున్న మామగార్ని మరి మాట్లాడనివ్వలేదు ఆయన.

"వీల్లేదండీ! మా ఇంట్లో జరగాల్సిందే! మీరు మరోమాట చెప్పకండి", ఖచ్చితంగా చెప్పేశాడు నాన్న.

ఆ రాత్రి...

అదే మొదటిరాత్రి ...మా ఊళ్ళో....మా ఇంట్లో....మా నాన్నగారి గదిలో....

ఆ పందిరిమంచాన్ని నాకూ, అన్నపూర్ణకీ వదిలేశారు.

మంచం మీద తెల్లని దుప్పటి...ఆ దుప్పటి పైన అప్పుడే విచ్చుకుంటున్న మల్లెపూలు.... తలగడాలకు తెల్లని గలేబులు....ఆ గలేబుల పైన అందమైన రామచిలుకలు. పందిరి మీదనుంచి క్రిందకు పరుచుకున్న తెల్లని దోమ తెర!

అప్పుడు...ఆ క్షణాన నాకు ఉత్సాహం కలగలేదు.

తాను ఎంతో ప్రాణంగా చూసుకునే పందిరి మంచాన్ని నాన్నగారు నాకు అప్పగించి. వసారాలో ఎక్కడో మూలగా ఓ మడత మంచం

ఎదురుదెబ్బ!

—మల్లిక్



వాల్చుకుని పడుకున్నారనే ఊహ నాలో ఆవేదన కలిగించింది.

ఆ రాత్రి అన్నపూర్ణతో దొరికే ఆనందం కంటే- ఆ విశాలమైన పందిరిమంచం పరుపు మీద మనసారా పడుకుంటున్నాననే ఆనందమే ఎక్కువనిపించింది.

ఓ రాత్రివేళ వసారాలో పడుకున్న నాన్నగారు అమ్మతో అంటుంటే వినిపించింది—

"ఇకనించీ మనకీ మడతమంచాలు చాలునోయ్. పందిరిమంచం పెద్దాడికి ఇచ్చేద్దాం!"

"కావండీ ! ఆ పేషెంటెవరో చల్లని మనసుతో ఇచ్చారు. మనం పదిహేనేళ్ళు అనుభవించాం. అది వచ్చిం తర్వాత మనకి ముగ్గురు పిల్లలు పుట్టేరు. అందరూ హాయిగా ఉన్నారు. మన పెద్దాడికి కూడా తొందరగా పిల్లలు పుట్టి వాడు సుఖంగా వుంటే మనకంతకంటేఇంకేం కావాలి ?"- అమ్మ ఆ మాటలంటూంటే నా కళ్ళు చెమ్మగిల్లేయి.

పక్కనే అన్నపూర్ణ గమనించకుండా ఉండేందుకు- నాచూపుల్ని కిటికీవైపు మరల్చాను.

అప్పుడు....ఆ కిటికీ అవతల పిండారబోసినట్టున్న వెండివెన్నెల్లో దానిమ్మ చెట్టు కొమ్మ మీద నాకో దృశ్యం కనిపించింది.

చిన్న చిన్న పుల్లముక్కలతోనూ గడ్డి పరకలతోనూ కట్టిన ఓ అందమైనపిచ్చుకగూడు...

ఆ గూటిలోంచి- మాంసం ముద్దల్లా వున్న లేత పిచుక పిల్లలు ముక్కులు బయటకు పెట్టి చూ ... పైన కాపలా వస్తున్న రెండు పెద్ద పిచ్చుకలు తమరెక్కలతో వాటిని కప్పుతూ ప్రేమగా వాటికేదో ఆహారాన్ని అందిస్తున్నాయి.

ఎంతటి అందమైన దృశ్యం !

పిల్లలకు రెక్కలొచ్చి ఎగిరిపోతాయని తెలిసినా- ఆ పిచుకల జంట వాటి శ్రేయస్సు కోసం ఎంతగా తాపత్రయపడుతున్నాయి !

"ఏమండీ ! నిద్ర పట్టటం లేదా ?" ఆలోచనల్లాగనే. నేను కూడా మంచం మీద అటూ ఇటూ దొర్లుతూంటే- అన్నపూర్ణ గమనించి అడిగింది.

"ఇవాళెందుకో నిద్ర రావటం లేదోయ్":

"ఔన్లెండి. మన అబ్బాయి ఇల్లు కొన్నాడన్న ఆనందంలో మనకి నిద్రఎలా వస్తుంది?" మంచినీళ్ళు అందించింది అన్నపూర్ణ.

"మనం హైదరాబాద్ వస్తున్నట్టు రేపే అబ్బాయికి టెలిగ్రాం ఇస్తాను. ఎల్లుండే మన ప్రయాణం:" మంచినీళ్ళు తాగి, పడుకుంటూ చెప్పేను.

ఆ నిర్ణయం తీసుకున్న తర్వాత గాని నాకు నిద్రపట్టలేదు నాలుగోరోజు పొద్దున్న తొమ్మిదయ్యేసరికి నేనూ, అన్నపూర్ణా హైదరాబాద్ చేరుకున్నాం. మమ్మల్ని రిసీవ్ చేసుకోటానికి శంకరం స్టేషన్‌కి వచ్చేడు.

ముగ్గురం ఆటో ఎక్కేం....

"నిన్న మంచిరోజని శాస్త్రిగారు చెబితే కొత్త ఇంట్లో పాలుపొంగించేసి, సింపుల్‌గా సత్యన్నారాయణ వ్రతం చేసుకున్నాం" దార్లో చెప్పేడు శంకరం.

"ఇల్లు బావుందా ? నీళ్ళకు సౌకర్యంగా వుందా ?" అడిగింది అన్నపూర్ణ.

"ఓ...పొద్దున్నే ఓ గంటా-మళ్ళీసాయంత్రం ఓ గంటా కుళాయి వస్తుంది. పెరట్లో నుయ్యిగూడా వుంది" చెప్పేడు శంకరం.

మరి కొన్ని నిమిషాల్లోనే ఆ ఇంటి ముందు ఆగింది ఆటో.

ఇల్లు చాలా బాగుంది. గదులు కూడా విశాలంగా వున్నాయి. ఇంకా సామాన్లు సర్దలేదు కాబోలు—అన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి.

"కుర్చీలూ మంచాలూ కట్టలుకట్టి తెచ్చేం. ఇంకా విప్పలేదు. రేపు ఆదివారం కదా. ఆయనకు తీరికయితే వాటి సంగతి చూడాలి" పక్కవారింట్లోంచి రెండు గాద్రెజ్ కుర్చీలు తెచ్చి మాకు వేస్తూ చెప్పింది కోడలు.

ఇంటికి రాగానే వేడినీళ్ళ స్నానంచేసి- పెంద్రాళే భోజనం ముగించి హాయిగా పందిరి మంచం మీద ఆదమరచి నిద్రపోవాలనుకున్న నాకు కొంచెం నిరాశే కలిగింది.

అయినా—

అంతకుముందు రాత్రి రైల్లో నిద్రలేకపోవటంవల్ల—చాపమీద పడుకున్నా మంచి నిద్రే పట్టేసింది.

సాయంత్రం నాలుగయింతర్వాత నిద్రలేచి, టీతాగి కాసేపు సిటీలో తిరిగొద్దామని బయల్దేరాను. రోడ్డుమీదకు వచ్చేసరికి కోఠీవెళ్ళే బస్సు కనిపించింది. ఎక్కికూర్చున్నాను.

అరగంటయ్యేసరికి బస్సుకోఠీలో ఆగింది. క్రిందకు దిగి బజారుచూస్తూ నడుస్తున్నాను




ఈత

"నీకు ఈతరాదుగా ఇంతలోనేఎప్పుడు నేర్చుకున్నావ్ ?" అడిగాడు మూర్తి. ముకుందాన్ని.

"మొన్న వరదల్లో" చెప్పాడు ముకుందం.

—పి.ఎల్. వర్చస్వి (హైద్రాబాద్)

కనుక్కోండి — జయబాబు



సరిగ్గా సెంట్రల్‌బ్యాంకు దగ్గరకొచ్చేసరికి నాకాళ్ళు అప్రయత్నంగా ఆగిపోయాయి.

అక్కడ బ్యాంకుకి ఎదురుగా పెద్దషాపు ఆషాపు ముందు ఓ చిన్న బల్లమీద నిలబడ్డ మనిషి వేలంపాట పాడుతున్నారు.

"ఇది మామూలు మంచం కాదుసార్, షాజహాన్ చక్రవర్తి తన ప్రియురాలి కోసం చేయించిన స్పెషల్ మంచం. దీన్ని చాలా కాలం ఢిల్లీ మ్యూజియంలో పెడితే, అక్కణ్ణుంచి కొనుక్కొచ్చి ఇక్కడ వేలం వేస్తున్నాం. దీని కర్ర చూడండి సార్ ఇప్పటికీ ఎంత స్ట్రాంగ్‌గా వుందో? ఒక్కరు కాదు, ఇద్దరు కాదు ముగ్గురూ నలుగురూ కూడా పడుకోవచ్చు. ఈ మంచానికి ఫిట్ చేసిన 'అద్దం' ఒక్కటి రెండు వందలు ఖరీదు చేస్తుంది సార్. మొత్తం మంచం మూడు వందలకు పాట ప్రారంభిస్తాం! కావలసినవారు పాడుకోవచ్చుసార్, మూడు వందలు"!

వాడి మాటలు నాకు వినిపించటం లేదు. అక్కడున్న జనాన్ని తప్పించుకుని- మరింత లోపలకు నడిచేను.

అక్కడ వున్న పందిరి మంచాన్ని చూసే సరికి నా ఒళ్ళంతా చెమటలు పోశాయి. కళ్ళకు చీకట్లు కమ్మసాగేయి.

"ఈ పందిరి మంచం ఇక్కడికెలా వచ్చిందీ?" నాలోనేనేప్రశ్నించుకున్నాను. కానీ, నా మాటలు ఆ వేలం పాటమనిషికి వినిపించాయి కాబోలు- వెంటనే చెప్పేడు రెట్టింపు ఉత్సాహంతో.

"ఢిల్లీ మ్యూజియంనించి తెప్పించాం సార్! ధర మూడు వందలు. కావల్సినవారు పాడుకోవచ్చు"

"4వందలు" జనంలోంచి ఎవరో అన్నారు.

నేను పందిరి మంచానికి మరింత దగ్గరగా వెళ్ళేను. దానికి బిగించిన అద్దం కింద చూశాను.

అక్కడ....అ ఫ్రేం మీద 'రాధాకృష్ణ' అనే అక్షరాలు కనిపించేయి.... అది నాన్నగారి పేరు.

ఆయన జ్ఞాపకార్థం నాకిచ్చిన మంచం కనక-నేనే ఆయన పేరు అక్కడ మేకుతో చెక్కేను ఓసారి.

"మీరేం చూడక్కర్లేదు సార్. ఇవాల్టి కర్రతో చేసిన మంచం కాదు. వల్ల విరుగుడు కావ. గేరంటీ వరుకు. నాలుగు వందలు!" వాడు చెప్తూనే పాట సాగిస్తున్నాడతను.

నా ఒళ్ళు చెమటతో తడిసి పోతోంది.

ఈమంచం ఇక్కడకు వచ్చిందంటే- దీన్ని...దీన్ని శంకరం అమ్మేశాడన్నమాట.

'ఈ పందిరి మంచాన్ని నాన్న ఎలాచూసు కునే వాడు! ఇటంటి వాకం...

'అసలు శంకరానికి ఈ మంచాన్ని ఇవ్వటం నాదే తప్పు'.

పెళ్ళయి పదేళ్ళయినా పిల్లలు కలగలేదని జాలిపడి- ఈ మంచంవున్న ఇంట్లో సంతానానికి లోటుండదని అన్నపూర్ణ పదేపదే చెప్పటం వల్ల- నా మమకారాన్ని కూడా చంపుకుని శంకరానికి ఇచ్చేను.

'కానీ వాడేం చేశాడు?' కోపం నా నరాల్లోకి పాకుతోంది.

"ఒకటోసారి నాలుగు వందలు...రెండో సార్ నాలుగొందలు"- అతను అరుస్తున్నాడు, మరి ఆగలేక పోయాను.

"అయిదు వందలు" అతన్ని మూడోసారి అననివ్వకుండా అడ్డంపడ్డాను.

అప్పటికే అక్కడ జనం పల్చబడ్డారు.

"తీసుకోండిసార్! మంచి చౌకబేరం ఒకనాడు షాజహాన్ చక్రవర్తి పడుకున్న మంచం సార్ ఇది" అతని మాటలు వినిపించటం లేదు.

షాజహాన్ చక్రవర్తి బదులు తెల్లవిడుస్తుల్లో నాకు నాన్నే కనిపిస్తున్నారు. నాకళ్ళముందు నా చిన్నతనం. స్కూలుపీట వేసుకుని నేను ఆ మంచం ఎక్కి నిద్రపోవటం- నాన్నగారు కొట్టటం, నా 'మొదటిరాత్రి' ఆ మంచాన్ని నాకు వప్పచెప్పి తాను వసారాలో పడుకోవటం, అన్నీ వరసగా కనిపిస్తున్నాయి.

"మంచం విప్పేసి కట్ట కట్టించమంటారా సార్?" అడిగేడు వేలం పాట మనిషి.

"అలాగే కట్టకట్టించి వుంచండి. ఇదిగో ఈ వందా అడ్వాన్సు. తక్కిన నాలుగు వందలూ రేపొద్దున్నే ఇచ్చి మంచం తీసుకుంటాను"- వంద కాగితం అతని చేతిలో పెట్టి రోడ్డుమీదకు వచ్చాను.

క్షణం ఆలస్యం చెయ్యకుండా బస్సెక్కి ఇంటికి చేరుకున్నాను.

"ఎక్కడికి వెళ్ళేరు నాన్నా?" లోపలకు రాగానే అడిగేడు శంకరం.

నేను జవాబు చెప్పలేదు.

"ఊళ్ళోకి వెళ్ళొచ్చారు కాబోలు!" నా బదులు అన్నపూర్ణ చెప్పింది.

కోడలు కాఫీ తీసుకొచ్చింది.

"మన పందిరి మంచం ఏమైందీ?" అడిగాను నాలో పేరుకుంటున్న ఆవేశాన్నీ కోపాన్నీ అణచుకుంటూ.

"అన్నట్టు చెప్పటం మరచిపోయాను. పందిరి మంచాన్ని అమ్మేశాను నాన్నా! వంద రూపాయలు రావటం గగనమయిపోయింది. ఎలాగూ కొత్త ఇల్లు కొన్నాం కదా- పాత మంచం ఎందుకనీ అమ్మేశాను. అదిగో చూశారా? ఆ గోడవార్న కనిపిస్తోంది చూశారా? ఆ పార్నే కొత్త మంచాలు! వెయ్యి రూపాయలు పెట్టి కొన్నాను. రేపు బిగించాలి"! కాఫీ తాగుతూ అతి మామూలు ధోరణిలో చెప్పాడు శంకరం.

నీటిపొర అడ్డుపడిన నా కళ్ళకు ఆ కొత్త మంచాలు కనిపించలేదు ... వాటిస్థానంలో నాన్నగారు నాచ్చిపోయిన పందిరిమంచం, దానిమీద మెత్తని పరుపు. ఆ పరుపుమీద తెల్లని దుప్పటీ—తెల్లని గలేబులు తొడిగిన తలగడాలూ—ఆ గలేబులమీద రంగుదారాలతో అమ్మ కుట్టిన రామచిలుకలూ—అవే కనిపిస్తున్నాయి...

✻

చెప్పబడును

- శ్రీచంద్ర

